# 4. Pattinathar

(TAMIL)



*All These are Products of VEL PICTURES LTD.*

*For Particulars apply to:—*

VEL PICTURES LTD.

**DISTRIBUTING OFFICE:**

DUNMORE HOUSE, TEYNAMPET,

**Mylapore, P.O., :: MADRAS.**

**AWAIT OUR FUTURE RELEASES ?**

PRINTED AT SCREEN PRESS, G.T., MADRAS. 75,000 COPIES.

**VEL PICTURES'**

# MAYA BAZAAR

**TELUGU TALKIE**




ALL RIGHTS RESERVED

PRICE 0-0-3

Vel Pictures'-SASIREKHA PARINAYAM

OR

# MAYA BAZAAR

TELUGU TALKIE

వేలుపిక్చర్సు వారి :—"శశిరేఖా పరిణయం"

లేక

మాయా బజారు

(తెనుగు టాకీ)

## CAST

ముఖ్య పాత్రదారులు

| | | | |
|---|---|---|---|
| 1. | SRI KRISHNA | ... | Mr. Yadavalli Nageswara Rao |
| | శ్రీకృష్ణ | ... | ,, యడవల్లి నాగేశ్వర రావు |
| 2. | BALARAMA | ... | ,, Turlapati Anjaneyalu |
| | బలరామ | ... | ,, తుర్లపాటి అంజనేయులు |
| 3. | DURYODHANA | ... | ,, Rayaprolu Subramanyam |
| | దుర్యోధన | ... | ,, రాయప్రోలు సుబ్రహ్మణ్యం |
| 4. | ABHIMANYU | ... | ,, S. P. Laxmanaswamy |
| | అభిమన్యు | ... | ,, యెస్. పి. లక్ష్మణస్వామి |
| 5. | BALA ABHIMANYU | ... | Master Rajeswara Rao |
| | బాలాభిమన్యు | ... | మాస్టర్ రాజేశ్వర రావు |
| 6. | GHATOTHKACHA | ... | Mr. R. Rami Reddi |
| | ఘటోత్కచ | ... | ,, రాజం రెడ్డి, రామి రెడ్డి |
| 7. | SAKUNI | ... | ,, Kothuri Satyanarayana |
| | శకుని | ... | ,, కొత్తూరి సత్యనారాయణ |
| 8. | SUBHADRA | ... | Miss Sriranjini |
| | సుభద్ర | ... | ,, శ్రీ రంజని |
| 9. | SASIREKHA | ... | ,, Santhakumari |
| | శశిరేఖ | ... | ,, శాంతకుమారి |
| 10. | REVATHI | ... | ,, M. Subhulu |
| | రేవతి | ... | ,, యం. సుబ్బులు |

Etc., Etc., Etc.,

SYNOPSIS

OF

# Sasirekha Parinayam or Maya Bazaar

Having been invited by Lord Sri Krishna and his brother Balarama Subhadra and her son Abhimanyu, journey forth from Indraprestha to Dwaraka, where they are accorded a hearty reception.

Young Sesirekha, the daughter of Balarama, finds a loving play-mate in Abhimanyu, who has come newly to her house with his mother. Their innocent and childish pranks immensely please Sri Krishna and Balarama, who watch their play unnoticed.

Sometime later, when Sahadeva comes to take back Subhadra and Abhimanyu to Hastinapur again, Sri Krishna and Balarama make everything ready for their journey. At the time of starting, during the course of conversation Devaki suggests to Balarama that Sesirekha and Abhimanyu would make a lovely couple, if married. Balarama falls in with the idea and promises to give his daughter in marriage to Abhimanyu only. Subhadra goes away to Hastinapur with a jubilant heart followed by her son Abhimanyu.

After some years, having lost their kingdom in the game of dice with Kowravas, Pandavas are forced to go to Dwaitavanam. Sri Krishna comes to Pandavas and pacifies them with his soothing words and pursuades Arjuna to send Subhadra and Abhimanyu with him to Dwaraka.

In Dwaraka, Rukmini, Satya, Revati and Sesirekha are whiling away their time by playing chess, when Sri Krishna enters with Subhadra and Abhimanyu. Revati receives them and conducts them into the palace.

In Revati's bed chamber, a conversation takes place between her and her Lord Balarama, about the marriage of their daughter. Revati expresses disapproval of the proposal to marry Sesirekha to Abhimanyu, on the ground that the latter's father was bereft of kingdom and wealth: Balarama however pacifies her stating that he will consider about their daughter's marriage when a better and suitable match offers itself.

In Duryodhana's bed chamber the sleeping Emperor is awakened at Dawn by Prabhat Kanyakas who creep into the bed chamber dancing Sakuni enters and cautions Duryodhana not to be idle, gloating over his success in having driven away Pandavas into the forest. He suggests to Duryodhana to win the Yadava clan to his side by a marriage alliance

between his son Lakshmana and Balarama's daughter Sesirekha and thereby frustrate the attempts of Pandavas who mainly depend upon Yadavas (Krishna) for help to regain their kingdom. Duryodhana approves the suggestion and immediately sends Sakuni to Dwaraka to negotiate with Balarama. Duryodhana then hastens to tell the glad tidings to his wife Bhanumathi. Bhanumathi prays her Lord not to court another degradation by this marriage proposal as she is sure that Sri Krishna who is a great source of help to Pandavas, will certainly thwart his plans. The Kuru Emperor leaves her in disgust without heeding to her words.

When Sakuni goes to Balarama's palace, Balarama welcomes him and deputes his wife to personally attend to the comforts of Sakuni as a guest. Revati leads Sakuni to the palace kitchen. In the kitchen, Sakuni slyly moots the topic about Sesirekha's marriage to Lakshmana, the son of the powerful Duryodhana. Revati is much pleased at the suggestion and decides to give her daughter to Lakshmana. Then both of them persuade Balarama to give his consent to the proposed alliance.

Having heard about this new proposal through her maids, Subhadra rushes to Balarama's chamber to remind him of the previous promise made to her to marry Sasi to Abhimanyu. There she finds Balarama and Sri Krishna discussing over the matter. Balarama denies his previous promise whereupon Subhadra leaves the palace with impotent rage.

Abhimanyu hears from his mother the cause of her sorrow and decides to leave the place and go to the Pandavas in Dwaitavanam.

Having come to know about the departure of Abhimanyu with his mother to the forest, Sesirekha becomes sorrow - stricken when Sri Krishna enters and assures her that he will take personal interest in the matter and see that her wish is fulfilled.

In the course of the journey, Subhadra takes rest under the shade of a tree and Abhimanyu guards her. In the meantime, Ghatothkacha, the demon-chief in the forest and the son of Bheema through Hidimbi, is enjoying himself with the great rythmic Demon dance. At that time one of the demons approaches Ghatothkacha and tells him about the presence of human beings in the forest. Ghatothkacha becoming enraged runs to the place and engages himself in a terrible fight with Abhimanyu. At this juncture, Vyasa appears on the scene and introduces them to each other as brothers, one being the son of Arjuna and the other that of Bheema. Feeling sorry at what has happened Ghatothkacha salutes Subhadra and takes them to his cave. Having come to know what has



befallen them Ghatothkacha becomes very indignant and promises them to bring Sesirekha right to their very presence after humilitating Balarama.

As planned by Lord Krishna, Ghatothkacha and Karala go to Dwaraka disguised as Bhanumati's servant maids and enter Revati's chamber. They make Revati believe that they are emissaries sent by Bhanumati to bring Sesirekha. Thus, setting her doubts at rest they take Sesirekha along with them and reach their cave. Ghatothkacha again goes to Dwaraka and annihilates the plans of Balarama.

On the way, Ghatothkacha leaves instructions to Karala to tease both Yadavas and Kowravas by creating a Maya Bazaar, while he himself assumes the form of Sesirekha and goes to Revati. Karala creates a Maya Bazaar, as instructed and teases both Yadavas and Kowravas to his heart's content.

Revati welcomes Maya Sesirekha and hastens to make the marriage preparations. When the actual marriage ceremony is going on with Maya Sesirekha (Ghatothkacha) and Lakshman, Ghatothkacha assumes the real form and scares all those that are present and thus spoils the whole function.

Seeing that his son's marriage has ended in a fiasco Duryodhana feels very much ashamed and humilated and Sakuni tries his best to console him.

Balarama too immersed in irretrievable sorrow scolds Sri Krishna as being the root cause of all his trouble. when Ghatothkacha appears before them and craves their pardon. Sri Krishna consoles his brother by soothing words of philosophy and advises him to perform the marriage of his daughter, Sesirekha with Abhimanyu, now at Ghatothkacha's cave. Balarama now realises the truth and they all go to Ghatothkacha's cave where the marriage of Abhimanyu and Sesirekha is celebrated to the great satisfaction of all.

# కథాసంగ్రహము

శ్రీకృష్ణ బలరాముల కోరికపై సుభద్రాభిమన్యులు ఇంద్రప్రస్థమునుండి ద్వారకకు ప్రయాణమైవచ్చుట. వారలరాక కెదురుజూచుచున్న బలరామకృష్ణులు వారల కుశలప్రశ్నాదికముల నాదరించుట.

బలరామ పుత్రికయగు శశిరేఖ, అభిమన్యుడు ఉద్యానవనమున బాల్యక్రీడల వినోదించుచుండ బలరామకృష్ణులు వారల గాంచి సంతోషపడుట.

శ్రీ కృష్ణుడు బలరామునితో శశిరేఖాభిమన్యుల దంపతులుగ నొనర్చుట ముదావహమని దెల్పుట.

మయసభాప్రవేశసుముహూర్తమునకు సుభద్రాభిమన్యుల గొంపోవ సహదేవుడురాగా సుభద్రను ప్రయాణముజేసి పంపెడిసందర్భమున దేవకి, చిలుకగోరువంకల వలెనున్న ముద్దుబిడ్డలగు శశిరేఖాభిమన్యులకు వివాహము గావింపుమని బలరామునితో బలుకుట. బలరాముడు శశిరేఖను తప్పక అభిమన్యునకిచ్చి వివాహము గావింతునని సుభద్రకు వాగ్దానమొసగుట.

కొన్ని వత్సరములు గడచిన యనంతరము పాండవులు జూదమున రాజ్యము గోల్పోయి నియమప్రకారము అరణ్యవాస మనుభవించుచు ద్వైతవనమున నివసించుచుండ శ్రీ కృష్ణుడేగి వారలనోదార్చి సుభద్రాభిమన్యుల దోడ్కొని ద్వారకకేతెంచుట.

ద్వారకలో రుక్మిణి, సత్యభామ, రేవతి, శశిరేఖలు చదరంగ మాడుకొనుచుండ శ్రీకృష్ణుడు సుభద్రాభిమన్యుల దోడ్కొనివచ్చుట. రేవతి వారల నాదరించి లోనికి గొంపోవుట.

అభిమన్యునకు శశిరేఖనిచ్చి వివాహము జేతునని బలరాముడు నిశ్చయించిన నాడు పాండవులు రాజ్యము గల్గియుండుటయు, నేడు అటవీవాసులగుటయు దలపోసి శశిరేఖను అభిమన్యునకు గాక వేరొకరికిచ్చు నుద్దేశ్యముతో శయ్యామందిరమున రేవతి బలరామునితో శశిరేఖ వివాహప్రస్తావన గావింప బలరాముడభిమన్యునకిచ్చు నుద్దేశము వెలిబుచ్చుట. రేవతి పాండవులయందుగల అసూయ వెలువరించుట. బలరాముడు అప్పటికి తగినసమాధాన మొసగుట.

హస్తినాపురమున శయ్యామందిరమున నిదురించు దుర్యోధనుని ప్రభాత కన్యలు మేల్కొలుపుట. మేల్కాంచిన దుర్యోధనుని కడకు శకునివచ్చుట. : దుర్యోధనుడు పాండవు లరణ్యవాసులైనందుకు సంతసము వెలిబుచ్చుట. శకుని వారించి



పాండవు లసాధ్యులనియు, వారికి శ్రీ కృష్ణుని ప్రాపు గలదనియు వారు వచ్చిన వెనుక యుద్ధము తప్పదనియు మనము ఈలోపున బలముజేకూర్చుకొనుట ముఖ్యమనియు దెల్ప దుర్యోధనుడు ఉపాయమడుగుట. శకుని, బలరామునితో వియ్యమందిన యాదవ బలము మనతో కలియుననియు అపుడు మనల జయించుట దుసాధ్యమని దెలుప దుర్యోధనుడు శశిరేఖను లక్ష్మణునకు నిశ్చయించుకొనిరమ్మని శకునిని ద్వారకకు బంపుట.

భానుమతి ఏకాంతముగ పాండవులరణ్యవాసులైనను శ్రీ కృష్ణుని బందుగులనియు, కౌరవచక్రవర్తి వారలయెడ అటుల ప్రవర్తింపరాదని ఆలోచించుచున్నతఱి దుర్యోధనుడేతెంచి లక్ష్మణుని వివాహము సంగతి దెలుప భానుమతి వలదని దెల్పుట. దుర్యోధనుడు ఆమాటలు పెడచెవినిబెట్టి వెడలిపోవుట.

శశిరేఖాభిమన్యులు ఉద్యానవనమున ప్రణయలోలురయి విహరించుట.

రేవతి బలరామునకు విడెమిచ్చుచు శశిరేఖ వివాహవిషయము భాషించుచుండ శకుని యేతెంచుట. బలరాముడు శకునిని గౌరవించి కుశలప్రశ్నల నడిగి రేవతితో శకునికి ఆహారాద్యుపచారములు దగ్గరయుండి నెఱవేర్పుమని దెల్పుట. భోజనశాలలో శకుని రేవతికి దుర్యోధనుని సంబంధము నచ్చజెప్పి ఒప్పించుట. బలరాముని కడకు రేవతి, శకునివచ్చి దుర్యోధను సంబంధము నంగీకరింపజేయుట శకుని లగ్నము నిశ్చయించుకొని వెడలిపోవుట.

లక్ష్మీపూజలో నిమగ్నురాలైయున్న సుభద్రకు రేవతిచెలులు శశిరేఖా వివాహవిషయ మెఱిగించుట. సుభద్ర ఆతురతతో బలరాముని కడకేగి న్యాయముగాదని బలుక బలరాముడు పాండవుల దూషించుట. సుభద్ర విచారముతో వెడలిపోవుట.

శశిరేఖను అభిమన్యున కివ్వక పోగా బలరాముడు పాండవులనుగూడ దూషించినందులకు దుఃఖాకులచిత్తయై సుభద్ర తల్పముపై పడియుండ అభిమన్యుడు వచ్చి తల్లి వలన సర్వవిషయములు తెలిసికొని బలరామునింటనుండుట భావ్యముకాదని పాండవులయొద్దకు పయనమై పోవుట.

సుభద్రాభిమన్యులు వెడలిపోయినందులకు శశిరేఖ దుఃఖించుచుండ సత్యభామ ఓదార్చుట. కృష్ణుడు ప్రవేశించి అభిమన్యుడే భర్తకాగలడని శశిరేఖకభయ మొసంగుట.

ఘోరారణ్యమున క్రూరమృగముల సంహరించుచు సుభద్రాభిమన్యులు పయనించుట. కొంతదూర మేగి దాహశాంతికై యొక సరోవరముజేరి నీరుద్రావుట. సుభద్ర అలసటచే యొక వృక్షచ్ఛాయవిశ్రమింప అభిమన్యుడు ధనుర్బాణములు గైకొని తల్లిని కాపాడుచు జరిగిన విషాదగాథ స్మరణకు దెచ్చుకొని చింతించుట.

ఆ అరణ్యమునకధినాయకుడగు భీమునికొడుకు ఘటోత్కచుడు తన పరివారముతో నృత్యవినోదముననుండ నరవాసనవచ్చెనని భటులు దెల్పుట. ఘటోత్కచుడు క్రోధమున బయలుదేరిపోయి చింతా సాగరమున ఆలోచనా నిమగ్నుడైయున్న అభిమన్యుగలయుట. ఇరువురు ఘోరముగ పోరాడుచుండ వ్యాసుడు

ప్రత్యక్షమై వారల నొకరి కొకరి నెఱుక పఱచుట. ఘటోత్కచుడు తమ్మునిని కౌగిలించుకొని సుభద్రను దోడ్కొని తన గృహముజేరి తల్లియగు హిడింబికెఱుక పఱుప ఆమె వారల నాదరించి ఒంటరిప్రయాణమునుగుఱించి ప్రశ్నించుట. సుభద్ర జరిగిన విషయము దెలుపుచ్చ ఘటోత్కచుడు మండిపడి శశిరేఖను దెచ్చి అభిమన్యునకిచ్చి వివాహ మొనరింతునని తల్లులవద్ద సెలవుగైకొని ద్వారకకు బోవుట.

కౌరవబలగము పెండ్లికిగాను ద్వారకకు బయలుదేరుట. గగనమార్గమునబోవు ఘటోత్కచుడు వారలగాంచి తన సహచరునకు దెల్పుట.

శశిరేఖకు సమర్పింప అమూల్యాభరణములు సర్దుచు రుక్మిణి శ్రీకృష్ణునితో శశిరేఖపరితాపము దెల్పుచుండ ఘటోత్కచుడువచ్చి శ్రీకృష్ణునికి నమస్కరించి సెలవుగైకొని పోవుట.

రుక్మిణి, సత్య, రేవతి మొదలగువారు శశిరేఖను పెండ్లికూతును జేయుచుండ ఘటోత్కచుడు తన అనుచరునితోగూడ భానుమతి చెలుల వేషములుదాల్చి భానుమతి పంపెనని అమూల్యాభరణములు దెచ్చి రేవతికి సమర్పించి ఈ అమూల్యాభరణములతో నలంకరించి దోడ్కొని రమ్మని దేవిగారు పంపెననిచెప్పి శశిరేఖను దోడ్కొని గగనమార్గమున తన గుహకుజేరి సుభద్రాభిమన్యులకు శశిరేఖ నర్పించి తిరిగి ద్వారకకు బోవుట.

శశిరేఖ మత్తు దెలిసి నిశ్చేర పడుచుండ సుభద్ర ఆమె భ్రాంతినిపోగొట్టుట. అభిమన్యుడు భగవదనుగ్రహమున మరల నొకచోగూడితి మని సంతసించుట.

ఘటోత్కచుడు తన అనుచరుడగు కరాళునితో ద్వారక సమీపముజేరి మాయాబజారును సృజించి ప్రజల బాధపఱుప నాజ్ఞాపించుట.

ఘటోత్కచుడు రేవతి అంతఃపురముజేరి మాయా శశిరేఖవేషమున తల్లికడకేగుట. రేవతి అత్త ఆదరణ విషయమడుగ తన కాకలి యగుచున్నదని దెల్పి భోజనశాలకేగి ఘటోత్కచ రూపముదాల్చి అచట సిద్ధపరుప బడిన వాని నారగించి వంట బ్రాహ్మణుని శిక్షించి శశిరేఖ వేషముతో మరల తల్లిని జేరబోవుట.

కరాళుడు మాయాబజారును సృజించుట. అచట ప్రజలు అనేకవస్తువులు గైకొనుట.

మాయాశశిరేఖకు లక్ష్మణునకు వివాహము జరుగుచుండుట. ఘటోత్కచుడు తన మాయలవలన వివాహము ధ్వంస మొనరించుట.

మాయాబజారులో వస్తువులు గొన్నవారందఱును బాధింప బడుట.

వివాహవిధ్వంసమునకు వగచుచు దుర్యోధనుడు రోషచింతాకులుడైయుండ శకుని యోదార్చుట. ఘటోత్కచుడు వారలగాంచి పరిహసించి దూషించుట. దుర్యోధనాదులు వెడలిపోవుట.



వివాహవిధ్వంసమున తనకు తలవంపులు గలిగి అవమానము గల్గెనని బలరాముడు దుఃఖించుచుండ కృష్ణుడు యూఱడించుట. ఘటోత్కచుడువచ్చి తన సోదరుని శ్రేయస్సుకై చేసినపనిచేతను క్షమింపుమని గోరుట.

బలరాముడు శాంతించి శ్రీకృష్ణ ఘటోత్కచుల అభిప్రాయానుసారము శశిరేఖాభిమన్యుల వివాహము జరిపింప సమ్మతించుట.

శశిరేఖాభిమన్యులకు శ్రీకృష్ణ, బలరామాది సమస్త బంధువుల సమక్షమున ఘటోత్కచుని గుహయందు వివాహము శుభముగ నెఱవేరుట.

శశిరేఖాభిమన్యులు ఉద్యానవనమున సంతోషమున సంచరించుచు ఈ ఆనందమునకు కారణభూతుడగు శ్రీ కృష్ణపరమాత్మను స్తుతించుట.

భగవానుడగు శ్రీకృష్ణుడు అన్యోన్య ప్రేమానురక్తులగు ఆదంపతుల నిరువురను ఆశీర్వదించుట.

—:: మంగళమ్ ::—

# ప్రార్థన.

కోరస్

భీమ్‌పలాస్ - త్రితాల్

ప|| శ్రీవర మారజనక కృష్ణ సుకృతిసార ||
అ|| భువనభరణ రక్షణ తరుణ కరుణాగణ జనార్తిహరణ
నిరుపతి బాణ దయాగుణ ప్రాణ ధన
గోవర్ధనోద్ధారణ || శ్రీవ ||
చ|| పరమ దివ్యవికాస | పద్మప్రభాస,
గరుడగమన విలాస | కరుణావాస
పరమోల్లాస | దురితత్రాస | శ్రీహృద్ధ్యాస || శ్రీవ||

2 బలరాముడు.

పద్యము—సరస్వతి

ఇంద్రపురములోన నింపార మనవార
లార్యులందరకు ననామతుంబె

పాండవేయులకునుభద్రంబె మనయత్త
సేమమా సుభద్ర చెప్పవమ్మ ॥

3 చి॥ శశిరేఖ

యమన్—త్రితాల్

కడు వినోదమయ్యెను సఖులారా॥ క॥
వడిగరండు ప్రియగతిగదుర॥ కడు॥

4 బాలాభిమన్యు.

పద్యం—శహాన

ముగ్ధక్రీడల మేనలపును వహింప
మోము స్వేదకణాంకమై పొలుపునించె
వేనవేల్పట్టెలనుదీర్చి సానబెట్టి।
నట్టి వజ్రఫలకమట్లు నధికదీప్తి ॥

5 బాలాభిమన్యు

దుర్గా—త్రితాల్

ప॥ ననువీడగగలవే బాలా
అ॥ చనెదే బాలా నీవిటులా ॥ నను॥
చ॥ నినువదలగనే నేర సుహృదయా
గనుకొనుమీనిజ మనురాగ లయా
మనసానందము నొందెను చెలియా
మానుదునే సఖియా॥ నను॥

6 సుభద్ర.

పద్యం—శంకరాభరణం.

తతబహుజన్మలబ్ధసుకృతంబుఫలించె
నటంచు నెంతు మ
తృతివిని సంతసించు యదువంశముతో
తనయున్ తరంబునున్
జతగొనెనంచు లోకమున సర్వజనంబులు
మెచ్చుచుండ కీ



రితి యిరువంశ్యులన్ దరియు ప్రేముడి
వర్ధిలు శాశ్వితంబుగన్॥

7 కృష్ణుడు.

జోన్‌పూరి—త్రితాల్

ప॥ శుభవిధానమున పోయిరమ్మా సుభద్రా
విభవం బలరా।
అ॥ ప్రాభవమెసగన్ శోభితురాలవు నీవమ్మా॥ శు॥
చ॥ కామపాలునకు ప్రేమాస్పదవై
కామితార్థముల గైకొంటివిగా
ప్రవిమల సౌఖ్యానందము నొంద
అవిరళముగ నీ తనయునితోడన్॥ శు॥

8 రేవతి.

పద్యం—కన్నడ

కటకట రాజ్యభోగపుసుఖంబుల హాయిగ
ప్రొద్దుబుచ్చు మీ
కిటు లతిదైన్యమబ్బె నిదియెక్కడి పాప
ఫలంబు దైవమా।
కటికిదరిద్రులై వనట కానల కొండల
గాసిజెంది సం
కటపడి శల్యమాత్రులయి కానగ నైతిరి
మా యభాగ్యతన్॥

9 రేవతి

బేహాగ్—త్రితాల్

ప॥ మదిరాదా మనవికాదా
అ॥ హృదయములోగల. వేదనదెల్పా॥ మ॥
చ॥ కలిమిహీనులయి కష్టలోలురయి
నిలువగ నుంతయు నీడయు లేక

మలమలకుములు పాండవులకు మన
సలలిత శశినిన్ వలదనంగా॥ మది॥

10 ప్రభాతకన్యలు.

భూపాల్—త్రితాల్.

కౌరవేంద్ర సుగుణ సాంద్ర
కాంతి ప్రభాచంద్రమా॥ కౌ॥
శౌర్యరతా ధీరనతా
ఆర్యనుతా భారతా
సురణే శంకారహితా
శూరహితా శోభితా॥ కౌ॥
సర్వపతాకా రసికా
చంద్రకులోద్ధారకా
సుప్రభాత మయ్యెను
సుయోధన భూపాలకా॥ కౌ॥

11 శకుని.

భీంపలాస్—త్రితాల్

ప॥ మఱచితె సుయోధనా మాధవున్
అ॥ నిరుపమానుడే అరివిదారుడే॥ మఱ॥
చ॥ జితరాతుసుడై కైతవనిధియై
పాండవక్షేమాధారున్ కృష్ణున్
భావమందు నిర్లక్ష్యము సేయుదె॥ మఱ॥

12 భానుమతి.

భాగేశ్వరి—త్రితాల్.

ప॥ పరమాత్ముని ఆప్తులుగారా
అ॥ భవ్యగుణులు పార్థివులౌరా॥ పర॥
చ॥ పాప పుణ్య భయాభావము లేక
బ్రతుకగా సౌఖ్యాపథమానా
పరహితచింతన పదట గలసెనా
పాండు సుతుల వగగొనసౌనా॥ పర॥



13 దుర్యోధన.

పద్యం—అఠాణ

కోరికదీర పాండవుల కోమలితో వనికంపి తద్ధరా
భారమునిర్విశేషముగ పైగొని భారతభూమినెల్ల దు।
ర్వారమహాధికారమున రాజిలు కౌరవచక్రవర్తితో
వైరము బెట్టుకోదలచువారుగలారొకో ముజ్జగంబులన్।

14 శశిరేఖ.

హిం॥ తోడి—త్రితాల్.

ప॥ చంద్రికా వైభవం బౌరా॥ చం॥
అ॥ ప్రమోదోల్లాస దాయకమై॥ చం॥
చ॥ ప్రపంచానంద కరమాచున్
సుధాంశంబాహా స్ఫుర త్సౌభాగ్య
దాయకమై॥ చం॥

15 అభిమన్యు.

పద్యం—బిలహరి.

ఔరచేజిక్కినటు జిక్కి జారి పోయె
సకియ లేతెంచిరను నొక సాకుజెప్పి
చేతబడినట్టి పరిమళ జాతిసుమము
వాయువశమున మాయమౌపగిది చెలువ॥

16 బలరాముడు.

పద్యం—దుర్గా.

అన్నా సౌబల మాకు పాండవులు మేనత్త
ప్రసూతుల్ సుభ
ద్రన్నింపారవరించె నర్జునుడు పారంపర్య
సంబంధమి
ట్లౌన్నత్యంబు గడించె కౌరవులు మాక
న్యోన్యబంధుల్గదా।
యెన్నండైన సుయోధనుం డితరుడే
యేరీతి యోచింపగా॥

17 శకుని.

పద్యం—కాఫి

వలదా సందియ మిట్టివేళ కనలేవా
దేశకాలస్థితుల్
చలనంబందెడు చక్రరీతి మనమా
సామ్యాన వర్తింపగా
వలయున్ పాండవు లాదినంబునను
సర్వైశ్వర్యవిశ్వాధికా
రులు నేడో తినతిండిలేక అటవిన్
రోదించు పేదల్ గదా॥

18 సుభద్ర.

పహడి—త్రితాల్.

ప॥ క్షీరాబ్ధి సుతా గీర్వాణనుతా
అ॥ ప్రేమసంభరిత త్రిభువన సన్నుత
భక్త కల్పలత భాగ్యవిరాజిత॥ క్షీ॥
చ॥ పతిదేవుల వనవాసక్లేశ
సంహారిణికమ్మా హరిప్రియవమ్మా॥ క్షీరా॥

19 కృష్ణుడు.

భీన్‌పలాస్—త్రితాల్.

ప॥ సుభద్రా విధిన్ దాటగాతీరునా
అ॥ కానున్న దేదైన కాకుండునా॥ సు॥
చ॥ ఏచోట ప్రాప్తంబొ ఆచోటనే
వివాహంబు ప్రాప్తింపకే మీరునే
వృథాభ్రాంతి నీకేల నో సోదరీ॥ సుభ॥

20 సుభద్ర.

కాళింగడ్—దీప్‌చంద్

ప॥ దుస్సహంబౌచున్నదాహా దుర్విషాగ్ని విధంబునన్
అ॥ నిస్సహాయున్ నిర్ధనన్ నే నేరితో మొర
వెట్టుదు॥ దు॥



చ॥ దుర్వీథీ నా సోదరుండే దుష్టమార్గము ద్రొక్కగా
సర్వజీవదయామయా ఈ పరిభవంబెటు దీరునో॥ దుస్స॥

21 అభిమన్యు.

తిలంగ్—త్రితాల్.

ప॥ చెడుపలుకులాడెగా జడమతి ధనమదాంధుడై
పితరులను॥ చెడు॥
అ॥ పడుచు నిత్తునని విడచిన విడనీ వెడగుమాట
లని వివేకరహితుడు॥ చెడు॥
చ॥ కురుకులాధముల దరిసిరియదుజులు
అరిజనాప్తులిక హలాయుధుగ్ వే
పెరిమడింతు హరువునొంతుజననీ
వైరియైన శౌరినైన విడువను॥ చెడు॥

22 శశిరేఖ.

పద్యం—కమాన్.

నిర్మలంబై హిమానీకరాభంబునై
నెగడొందినట్టి.పున్నెంపు ప్రేమ
అవ్యాజమై సుమభావ్యమై విలసిల్లి
అన్యోన్యబింబితంబైన ప్రేమ
రమ్యమై దివ్య పరస్పర యోగ్యమై
వంశోత్తరంబునై వరలు ప్రేమ
లలితమై వరమై బలాత్కార రహితమై
స్వేచ్ఛాంకురంబౌ పవిత్రప్రేమ
మొలకలెత్తి విజృంభించి మోదమలర
నల్లుకున్నది ప్రేమ నాకాతనియెడ
అక్కటా అట్టి ప్రియుడింక దక్కకున్న
ప్రాణములతోడ నేనెట్లు బ్రతుకుదాన॥

23 అభిమన్యు.

పద్యం—మాల్‌కౌన్స్.

అతివా నీవదనారవిందమకరందాస్వాది
తేందేందిరో

ధ్ధతినానందపయోధివీచికల సంతాపంబుల
నీడ్చిడి హా
యి తిరంబౌగతి జేయనెంచ యకటా నీ తండ్రి
ఈరీతి నా
ప్రతిబంధ ప్రతిరోధియౌననుచు స్వప్నానన్
దలంపఁగ దే॥

24 రాక్షసుల నృత్యము.

ప॥ సూశార మనపెబువు సుందరం॥ ఓహో॥
అ॥ ఓ సోసి ఆ మొగము తీరు
మనమెంతాని వరిణింప
ఏమాని వరిణింప
ఏలాగు వరిణింప గలమా॥ సూశా॥
చ॥ భీమరాజు కుర్రిడంటె బింకమైన వోడు
సోమసేకరునికన్న సొంపైన వోడు
ఇడింబి కొడుకంటె ఈనాటి వోడు॥ సూశా॥

25 వ్యాసుడు.

పద్యం—కన్నడ.

భీమసుతుడు హిడింబకు ప్రేమ కొడుకు
అర్జునాత్మజు డీత డాయమ సుభద్ర
అన్నదమ్ముల రిట్లు పోరాడ దగునె
చనుడు చిరకాల మేమెల్ల సంతసింప॥

26 ఘటోత్కచ.

పద్యం—శ్రీరాగం.

పారావార విజృంభ నోద్ధతి ఘనవార్తితార్భటిన్ రేగి దు
ర్వారకూర్ర మదాభిమాన విల సద్వైషమ్య చేతస్కుఁడా
సీరిన్ దొట్టి యదుప్రముఖ్యుల నిదే శిక్షించి దత్తాపహా
రారాదాఘ ఫలంబు మేపి శశిరేఖాంకన్ నినున్ జేయనే॥

27 కృష్ణుడు.

పద్యం—కేదారగౌళ.

అనృతదోషంబు నెఱుగకే యగ్రజుండు



ద్రోహచింతన సౌభద్రు ద్రోసిబుచ్చి
తనదుసుతను సుయోధను తనయు కొసగ
దలచె సహియింపగలనె దత్తాప హృతిని॥

28 అభిమన్యు.

యమన్—త్రితాల్.

ప॥ వరశశివదనా పంకజనయనా
అ॥ భాసురరదనా పావనసదనా ॥వ॥
చ॥ ధన్యులైతిమిగ ప్రతిబంధములన్
దాట గల్గితిమి దైవ కరుణచే॥ వర॥

29 రేవతి.

పద్యం.—కాఫి.

మెచ్చిరె దేవకాంతలను మించిన రూపసి వీవటంచు నీ
కిచ్చిరెదీవెనల్ కురుకులేశ్వరివంచు ప్రియంబులాడి పెం
పిచ్చిరె నీవువచ్చితని యిమ్ముదలిర్పగనాదరించినిన్
బుచ్చిరె శ్వశురగేహమున ముచ్చట గల్గెనె మోదమందితే॥

30 ఘటోత్కచ.

ఇంగ్లీషు నోట్.

వివాహభోజనంబు వింతైన పాయసంబు
ఘనమైన ధప్పళంబు కడుమంచి అప్పళంబు
చవులూర జేయువిందు సంతోషముగతిందు।
సాకేలరండుముందు లేకున్నమనసు గుందు॥ వి॥
బలేశబాసులడ్డు పరుగెత్తవేమి అడ్డు
జిలేబులార లెండు-శీఘ్రుంబెయిటకురండు॥ వివా॥

31 దుర్యోధన.

హిండోల్—త్రితాల్

ప॥ త్రుటిననడతు కుటిలాత్ములన్ క్షుభిత
పటు నిశిత కరవా అసిన్ ప్రధిత॥ త్రుటి॥
అ॥ అటునిటలనేత్రనటదనలగోత్ర
పటిమహృదయాంత కటుపరిభవాంత॥ త్రుటి॥

చ॥ జలనిధులు కుముల కులగిరులు కూల
ప్రళయమున దూల నిలతల్లడిల్ల
అలభములురాల జలజపతి వ్రాల
తోలుతు నలతు కలతు వెలతు నరులను॥ త్రుటి॥

32 ఘటోత్కచ.

పద్యం—సింహేంద్రమధ్యం.

అన్నమున విషమిడి యింటికగ్గివెట్టి।
నిదురబోయెడి వారిని నీటద్రోసి
అన్నసతి పుట్టముల నూడ్చునట్టి ద్రోహి।
కర్కశుడు రక్కసులలోన కానరాడె॥

33 బలరాముడు.

మాండ్—త్రితాల్.

ప॥ ఈఅవనతి భరియింపన్ అయో॥
అ॥ భయప్రదమౌ మాయాజాలాసంగత
వ్యాపృతిమైచనెనయ్యో॥ ఈ॥
చ॥ హితులాప్తులలో పరిభవపడితిన్
మతిహీనుండననయ్యో।
దైత్యులమయమై ధ్వంసపడినదై
దనరె వివాహం బయ్యో॥ ఈ॥

34 శశిరేఖాభిమన్యులు.

దుర్గా—త్రితాల్.

ప॥ దేవాకృష్ణా దివ్య ప్రభావ ॥దే॥
దివిజవినుత మాధవ॥ దే॥
అ॥ గోవిందా గోపాల ధృతకళా
గురుతర గుణగణ విదితఫల॥ దేవా ॥
చ॥ నిరుపమానకరుణామృతహృదయా
వరదభక్తజనరక్షిత సదయా।
శరణు దయామయశమదమ నిలయా।
తరమె నీ మహిమలనా పొగడగన్॥ దేవా॥




If you have not seen the following pictures,
YOU HAVE NOT SEEN any Picture !

# 1. Sita - - Kalyanam

(TELUGU)




# 2. Markandeya

(TAMIL)




# 3. Krishna Leela

(TELUGU)

&